మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన జడ్పీ చైర్‌పర్సన్



**కంది, జనవరి 25, ప్రభాతవార్త:** కందిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి పరిశీలించారు. శిబిరంలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. శిబిరానికి వచ్చే ప్రజలతో వైద్య సిబ్బంది మసులుకుంటున్న తీరుపై ప్రజలను అడిగితెలుసుకున్నారు. కండ్ల సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె జిల్లా ప్రజలకు సూచించారు. గ్రామ సర్పంచ్ విమల వీరేశం, తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, ఎంపిడిఓ విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, వైదునఓయలు డాక్టర్ ప్రశాంత్‌గౌడ్, కళ్యాణి, మీర్ సనాహుల్ హఖ్, ఎన్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న 13 మంది పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి లక్ష 30 వేల నగదు, 13 సెల్‌ఫోన్‌లు, 2 బైక్ లు స్వాధీన పరచుకున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుదవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల ముందు వెల్లడించారు. నర్సాపూర్ పట్టణం నుండి వెల్దూర్తి వెళ్ళే మార్గంలో ఉన్న మూతపడ్డ అల్యూమినీయం పరిశ్రమ పరిసరా ప్రాంతాల్లో కొంత మంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుదవారం మెదక్ ట్రాన్స్పర్ట్స్ అదికారులు దాడులు నిర్వహించగా 13 మంది పేకాట రాయుళ్ళు శివకుమార్, దొరబాబు, సల్మాన్‌రెడ్డి, బెల్లం కొండ శ్రీనివాస్, కొలకంటి శ్రీకాంత్, చిక్కురి తేజ, మడపతి శివకుమార్, సతీష్, సిరుమణి సాయిలు, ఇన్నారెడ్డి , సాయిబాబా, గంగ రాజులు పట్టుపడ్డారని తెలిపారు. ఈ మేరకు వీరి వద్ద నుండి లక్ష 30 వేల నగదు, 13 సెల్‌ఫోన్‌లు, 2 బైక్‌లు స్వాధీన పరచుకొని వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరిలించడం జరిగిందని ఎస్ఐ గంగరాజు తెలిపారు.



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా అదనపు అధికారులు తదితరులు

### ఓటు హక్కు వినియోగంతోనే

# ప్రశ్నించే అధికారం


ఇర్షాద్‌కు నియామకం పత్రం అందించి సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రారంభించదని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్‌లో బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా రిలిజ్ చేసిన 9న నిమిషాలు వీడియో సందేశాన్ని వీక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారత దేశమని ఇలాంటి దేశంలో పట్టణాల్లో నివసించే కొందరు ఓటు వేయడానికి ముందుకు రావడం లేదని ఇది సరికాదన్నారు. ఓటర్లలందరూ ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతి యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. కుల, మత, జాతి ధనిక, పేద అనే ఎలాంటి వర్ణ వివక్షత లేకుండా 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన ఎకైక దేశం భారత దేశమన్నారు. ఓటు హక్కు ఎంతో శక్తివంతమైందన్నారు. ఓటు హక్కును విధిగా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అర్డీఓలు అనంతరెడ్డి, విజేందర్‌రెడ్డి, ఎలక్షన్ టిటి శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ అర్బన్‌లో..**

**మెదక్, జనవరి25 ప్రభాతవార్త:**
ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే అధికారం ఉటుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు విలువ, ఆవశ్యకతను తెలుసుకొని తప్పక ఓటు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.

### అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, ముజామిల్‌ఖాన్

13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో భారత ఎన్నికల సంఘం ఎంతో అద్భుతంగా, సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహిస్తూ ఒకే రోజు ఫలితాలు వెల్లడిస్తుందన్నారు. జిల్లాలో స్వీప్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఓటరు నమోదు, ఆధార్ అనుసంధానంలో మంచి ఫలితాలు సాధించాలమని, రాష్ట్ర స్థాయిలో స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డికి స్పెషల్ క్యాటగిరి అవార్డు రావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఇందులో స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పరిశ్రమల యజమానులు, అన్ని శాఖల అధికారుల సమిష్టి సహకారం ఉందన్నారు. సమాజంలో ఇప్పటికీ కొందరికి ఓటు విలువ తెలియదని, యువత ముందుకొచ్చి తమ కుటుంబంతో పాటు ఇరుగు పొరుగు వారికి ఓటు ఆవశ్యకతను వివరించి సమర్థవంతులైన నాయకులను ఎన్నుకోవడం ద్వారా పటిష్టమన ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థను నిర్మించుకోవచ్చని అవగాహన కలిగించాలన్నారు. ఓటరు కూడా ప్రలోభాలకు లొంగరాదని, సామాజిక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చి వ్యవస్థ బాగుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరిస్తామని, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేస్తా మని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాసం, వ్యాసరచన, నాట క, పాటలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా ఓటరు నమోదులో క్రియాశీల కంగా వ్యవహరించిన జిల్లా స్థాయి, బ్లాక్ స్థాయి అధికారుల ను అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదులు, ఆర్డీవో సాయిరాం, స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, డీఈవో రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారా యణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిద, ఈడీఎం సందీప్, ఎలక్షన్ సిబ్బంది నరేష్, నవీన్, వివిధ పాఠశాల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డికి రాష్ట్ర స్థాయిలో స్పెషల్ క్యాటగిరి అవార్డు**

ఓటర్ల నమోదు, ఆధార్ అనుసంధానం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణలో చేసిన కృషికి గాను స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డికి రాష్ట్ర స్థాయిలో స్పెషల్ క్యాటగిరి అవార్డుకు ఎంపికయ్యారు. ప్రత్యేక ఓటర్ల సవరణ, ఓటరు నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు తదితర అంశాల్లో రాష్ట్ర స్థాయిలో విశేష సేవలందించిన ఉత్తమ అధికారులకు, బూత్ స్థాయి అధికారులకు అవార్డులు ప్రకటిస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లాలకు వర్తమాపం పంపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందరర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అట్టి అవార్డును రాజిరెడ్డికి ప్రధానం చేస్తూ సన్మానించారు.



విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

## జిల్లా రవాణా శాఖ సభ్యులుగా ఇర్షాద్‌హుస్సేన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట పట్టణానికి చెందిన బిఅర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఇర్షాద్ హుస్సేన్ జిల్లా రవాణా శాఖ సభ్యులుగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం నియామక పత్రాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రజలకు ఆర్టీఏ సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ సభ్యులుగా నియామకమైన ఇరా ్షద్ హుస్సేన్ మాట్లాడుతూ ఆర్టీఏ సేవలు సకాలంలో ప్రజలకు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీకి అందించిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో అప్పగించిన పదవికి బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన మంత్రి హరీష్‌రావుకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం


జై ముదిరాజ్ అని నినాదాలు చేస్తున్న ముదిరాజ్ నాయకులు

**మర్కుక్, జనవరి 25 (ప్రభాతవార్త):**
మండలకేంద్రంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కమ్యూనిటీహాల్‌లో పాములపర్తి గ్రామానికి చెందిన రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ సత్యనారాయణముదిరాజ్ మాట్లాడుతూ సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్‌కు మహజన సాహిత్య అకాడమీ రాష్ట్ర సేవారత్న అవార్డు రావడం సంతోషకరమని తెలిపారు. మండలంలో ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానని సహాయం చేస్తూ పేదింటి ఆడబిడ్డలకు పుస్తెమట్టెలు అందిస్తూ ముందుకు సాగుతున్న మేకల కనకయ్యకు సేవారత్న అవార్డు రావడం పట్ల ఆయనను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ముదిరాజ్ సంఘం నాయకులు దండు సత్తయ్య, లింగ భాస్కర్, పుట్ట రమేష్, ఆంజనేయులు, రాజు, శ్రీను, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## కలెక్టరేట్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం కార్యాలయ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన పాటిల్ ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలని కలెక్టర్ అదేశించారు. కలెక్టరేట్‌లో పని చేస్తున్న సిబ్బంది అందరికీ కంటి పరీక్షలు నిర్వహించే వరకు కంటి వెలుగు శిబిరాన్ని కొనసాగించాలన్నారు. మొదట కార్యాలయంలో పని చేస్తున్న డ్రైవర్లు, క్లినర్స్, అటెండర్స్, క్లాస్-4 సిబ్బందికి కంటి పరీక్షలు పూర్తి చేసిన తర్వాత అదికారులకు కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. కాగా జిల్లా అదనపు కల్టెర్ ముజామిల్‌ఖాన్ కంటి వెలుగు శిబిరాన్ని పర్యవేక్షించారు. కంటి వెలుగు శిబిరం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టక్ కాశీనాథ్, డాక్టర్ సాయికిరణ్, గోపాల్‌రావు, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంక్షేమం, రక్షణ కోసం ప్రభుత్వం కృషి

**- మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి**



శివ్వంపేటలో ర్యాలీలో నిర్వహిస్తున్న సునితారెడ్డి, విద్యార్థులు

**మెదక్, జనవరి25 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం మహిళలతో పాటు బాలికల సంక్షేమం, రక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శివ్వంపేటలో బుధవారం ఏఆర్ఈఎస్, ఎన్జీవో, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లింగ వివక్ష రహిత సమాజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐడీసీడీఎస్ ప్రాజెక్టు అధికారి హేమభార్గవి అధ్యక్షతన జరిగిన సదస్సుకు సునితా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించినప్పుడే నేటి బాలికలు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు వెళ్లి తమ కాళ్లపై తామే నిలబడతారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం బాలికలు, మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తుందని సునితా లక్ష్మారెడ్డి అన్నారు. బాల్య వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని, అందుకు ప్రోత్సహించన వారు కూడా శిక్షార్హులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం షీటీమ్‌లను రంగంలోకి దింపిందని, బాలికలకు, మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని ఆమె గుర్తు చేశారు. సీడీపీవో హేమభార్గవి మాట్లాడుతూ నేటి బాలికలు కూడా చట్టాలపై అవగాహన తెలుసుకొని తమ హక్కులను పొందాలని అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో బాలికలకు అవగాహనతో పాటు మహిళల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఈఎస్, ఎన్జీవో సెక్రటరీ కొర్రాల సునిత, తహశీల్దార్ శ్రీనివాస చారి, ఎంపీడీవో నవీన్‌కుమార్, మండల విద్యాధికారి బుచ్చానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంతోషి, సరళ కుమారి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, షీటీమ్ జిల్లా బాధ్యులు స్వరూప, సర్పంచులు పి. శ్రీనివాస్‌గౌడ్, స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, బాబురావు, బాలమణి నరేందర్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, సుమలత, చంద్రకళ శ్రీశైలం యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సిల్వేరి వీరేశం, వాకిటి హనుమంత్‌రెడ్డి, యాదాగౌడ్, ముత్యంరెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, వాకిటి మనుమంతరెడ్డి, కాముని నాగేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో బాలికలు నిర్వహించిన ర్యాలీలో సునితా లక్ష్మారెడ్డితో పాటు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి నాటకాలకు చరమగీతం పాడాలి

**-రైతులకు లాభం జరిగేలా మార్కెట్‌ను అభివృద్ధి పరచాలి**
**-ప్రమాణ స్వీకారోత్సవ లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**ములుగు, జనవరి 25 (ప్రభాతవార్త):**
ములుగు మండలం వంటిమామిడి కూరగాయల మార్కెట్ దేశానికే ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి పర్చాలని, మార్కెట్‌కు కూరగాయలు తీసుకువచ్చే రైతులకు లాభం జరిగేలా చూడాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వంటిమామిడి కూరగాయల మార్కెట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి. రియాజ్ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరై నూతన కమిటీ అధ్యక్షునిగా మూడవ సారి నియమితులైన మహ్మద్ జహంగీర్‌కు, అలాగే రెండవసారి నియమితులైన ఉపాధ్యక్షుడు కోదూరు భూపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైద్రాబాద్ నగరానికి అతి సమీపంలో ఉన్న వంటిమామిడి కూరగాయల మార్కెట్‌కు వచ్చే కూరగాయల ఖరీదుదారులకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. మార్కెట్‌కు ఎదురుగా శీతల గిడ్డంగి ఏర్పాటు కోసం తీసుకున్న 70 ఎకరాల స్థలంలో త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. నూతన మార్కెట్ కోసం స్థలం ఇచ్చిన వారందరికీ ఇళ్ళ ప్లాట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు బిజెపి ఆడుతున్న నాటకాలకు చరమగీతం పాడాలని, తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా శ్రమించాలన్నారు. ములుగు మండలంలోని స్టేడియం, మార్కెట్ కోసం కేటాయించిన స్థలాల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, మట్టి తరలింపును వెంటనే ఆపివేయాలని అన్నారు. ఈ మట్టి తరలింపు విషయంలో ఎవరి జోక్యాలు పనిచేయవని, ఎం తటి వారైనా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, ములుగు, వర్గల్, మర్కుక్ మండలాల ఎంపిపిలు లావణ్య అంజన్‌గౌడ్, లతారమేష్‌గౌడ్, పాండుగౌడ్, జెడ్‌పిటిసిలు జయమ్మఅర్జున్‌గౌడ్, బాలుయాదవ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్త, ములుగు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ములుగు ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, మర్కుక్ ఎంపిపి ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు జుబేర్‌పాషా, కెబిఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి, వర్గల్, మర్కుక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి రేవంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న జహంగీర్

## పోలీసు ఠాణాను పరిశీలించిన ఎస్పీ

**ఠాణాకు వచ్చే కేసులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : ఎస్పీ**


పోలీసు ఠాణాలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి రోహిణి ప్రియదర్శిని

**పాపన్నపేట, జనవరి 25, ప్రభాతవార్త:** పోలీసు ఠాణాకు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి బాధితులకు సరైనన్యాయం చేసేలా పోలీసు అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సూచించారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట పోలీసు ఠాణాను ఎస్పీ పరిశీలించారు. ఠాణా పరిసరాలను, కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ విజయ్, పాపన్నపేట ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు క్రాంతివీర సంగోలి రాయన్న వర్ధంతి

**కంగ్టి, జనవరి25 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టిలో గురువారం క్రాంతివీర సంగోలి రాయన్న 192వ వర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు కంగ్టి గ్రామ రాయన్న యూత్ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన చేసిన సేవలను భారతదేశం మరిచిపోదని, తెల్లదొరలకు వణుకు పుట్టించిన ధీరుడని, బ్రిటీష్ అరాచక పాలనకు చరమగీతం పాడిన సూర్యుడని, రాయన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు ప్రకటించాలన్నారు. ఈ వర్ధంతిలో ప్రతి గ్రామ కుర్మయువ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలే రాజు, తొంట విశ్వనాథ్, బైరె పవన్, బైరె హనుమంత్, శంకర్, మేనురె శివాజి, అస్కురె గణేష్, హనుమంత్, భోంగొడేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు బయలుదేరిన నారా లోకేష్

**అభినందనలు తెలిపిన తెలుగు యువత నేతలు**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి25 ప్రభాతవార్త:**
యువగళం పేరుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్ట బోయే పాదయాత్ర విజయవంతం అవుతుందని తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎకే. రమేష్ చందర్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్‌లు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ఈ నెల 27 నుంచి నారా లోకేష్ పాదయానరత చేపడుతున్నట్లు తెలిపారు. 403 రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగనుందన్నారు. కడప దర్గాలో ప్రార్థనలు చేసి, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని కుప్పం నియోజకవర్గం నుంచి పాద యా త్ర ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానా లకు ఎండగట్టి టీడీపీని అధికారంలోకి తెచ్చేలా నారా లోకేష్ పాదయాత్ర సాగాలని వారు తెలిపారు.


నారా లోకేష్‌తో తెలుగు యువత నేతలు

### ఆలయ నిర్మాణ పనులను

# పర్యవేక్షించిన దేవాదాయ కమిషనర్

**గజ్వేల్, జనవరి 25 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలో గత 500 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ ఉమా మహేశ్వర దేవాలయంకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రూ.4.50 కోట్లతో పునఃర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేశారు. రెండు సంవత్సరాల నుండి దేవాలయ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. బుధవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ కమిషనర్ అనిల్‌కుమార్ విచ్చేసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పనులను త్వరితగతిన పూర్తిచేయా లన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ ఎస్. విద్యాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ డిఎస్పీ శ్రీధర్‌రావు, రాజశేఖరశర్మ పంతులు, వాసుపంతులు, కల్యాణ్‌కార్ నర్సింగరావు, మామిడి శ్రీధర్ తదితరులు ఉన్నారు.


మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌తో మాట్లాడుతున్న దేవాదాయ కమిషనర్ అనిల్‌కుమార్


ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేస్తున్న బిజెపి నాయకులు


పాపన్నపేటలో విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న రామాయంపేట తహసీల్దార్ మన్నన్


వెల్దుర్తిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం


కొల్చారంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**పాపన్నపేట, జనవరి 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బుధవారం 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు స్వీప్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని బస్‌స్టాండ్ నుంచి పాఠశాల, కళాశాలకు చెందిన వేయి మంది విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌కుమార్, ఎంపిడిఓ జగదీశ్వరాచారి, అధ్యాపకులు, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అద్యాపకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, జనవరి 25, ప్రభాతవార్త :**
ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అబ్దుల్ మన్నన్ చెప్పారు. బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోగల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసి సమావేశంలో తహశీల్దార్ పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వప్న, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణా రెడ్డి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి బాల ప్రకాశ్, అధ్యాపకులు మల్లేశం, బాబురావు, సురేందర్ రెడ్డి, అశోక్‌గౌడ్, ఆంజనేయులు, నరసింహులుగౌడ్, స్వామి, బాలాగౌడ్, అంజాగౌడ్, శ్రీదేవి,సురేష్‌గౌడ్, శ్రీశైలం, మంగ, స్వామి, రాములు, భీమయ్య, స్నేహ, సాయికృప జూనియర్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, జనవరి 25 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, తహశీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, జనవరి 25 ప్రభాతవార్త:**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, సర్పంచి ఉమ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కొల్చారంలో పాఠశాల, కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ గ్రామంలోని పురవీధుల గుండా ముందుకు సాగింది. దారి పొడవునా విద్యార్థులు ఓటర్లకు అవగాహన కలిగించేలా నినాదాలు చేశారు. అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో సామూహికంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామ పంచాయితీలో ఓటర్ లిస్ట్‌ను ప్రదర్శన నిమిత్తం ఉంచామనిన్నారు. ఓటరు లిస్ట్‌లో పేరు లేకున్నా, పేరులో ఏమైనా సవరణలు ఉన్నా దరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, ఆర్ఐ శ్రీహరి, అశ్విని, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్, చౌరిగారి సాయి కుమార్, రాజశేఖర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో చిత్రలేఖనం పోటీలు

**-బహుమతులు అందచేసిన బిజెపి నాయకులు**

**పాపన్నపేట, జనవరి 25, ప్రభాతవార్త:** కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చాటినవారికి భారతీయ జనతా పార్టీ నాయకులు బహుమతులు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు, పరీక్షల సమయంలో పండగ వాతావరణం ఉండాలని పేర్కొంటూ రాసిన పుస్తకం ఎగ్జామ్ వారియర్స్‌లో విద్యార్థులకు 28 సూత్రాలు, తల్లిదండ్రులకు 6 సూత్రాలు సూచించారన్నారు. 27వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రధాన మంత్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మెదక్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్, మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగళాముఖి దేవాలయానికి రూ. లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న శివకృష్ణ

**మెదక్, జనవరి 25 ప్రభాతవార్త:** శివ్వంపేటలో నూతనంగా నిర్మించిన శ్రీభగళాముఖి దేవాలయానికి (శక్తి పీఠం) ప్రసాద్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది శివ కుమార్‌గౌడ్, రమాదేవిల పెద్ద కూతురు చేగొండి మానస, శివకృష్ణ దంపతులు భగళాముఖి అమ్మవారికి లక్ష రూపా యల విరాళాన్ని శక్తిపీఠం ట్రస్టు సభ్యులు శివకుమార్‌గౌడ్ ద్వారా అందజేయడం జరిగింది. అమ్మవారి సేవలో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ దంపతులు విరాళం అంద జేసినట్లు తెలిపారు. శివకృష్ణ, మానస దంపతులను శక్తిపీఠం ట్రస్లు ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు ప్రత్యేకంగా అభినందించారు. శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వరశర్మ మాట్లాడులూ భగళాముఖి అమ్మవారి చల్లని దీవెనలు ప్రతినిత్యం ఉంటాయని ఆశీర్వదించారు.

## మైనార్టీ సబ్సిడీ లోన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు తీసుకుంటున్న దృశ్యం

**నిజాంపేట, జనవరి 25, ప్రభాతవార్త :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ముస్లిం, మైనార్టీ సబ్సిడీ లోన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మేరకు బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 95 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్హులైనవారిని ఎంపికచేసి రుణాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, ఇంచార్జి ఎంపిడివో రాజేందర్, ఏపీజీవిబీ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ, సిబిఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నరసయ్య, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, ఎంపిడివో సిబ్బంది వినయ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి


జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

**కొల్చారం, జనవరి25 ప్రభాతవార్త:** ఉపధ్యాయ బదిలీలు, పదోన్నతల ప్రక్రియ అంతా పారదర్శకంగా నిర్వహించాలని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని, సీనియారిటీ లిస్ట్‌లను సరిచేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ యాదగిరి, హీరాలాల్, మెదక్ మండల అధ్యక్షులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెటీరియల్ అందజేత

**చిన్నశంకరంపేట, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి, ఎంపిసి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన మెటిరియల్‌ను బిజెపి నాయకులు నర్సింలు ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకు బుధవారం ఆయన అందించారు. కారన్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌కు ప్రశంసాపత్రం

**నర్సాపూర్, జనవరి 25 ప్రభాతవార్త:** 13వ జాతీయ ఓటరు దిన్సోత్సవాన్ని పురస్కరించుకొని బుదవారం మెదక్‌లోని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలోనర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ కు జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ద్వార ప్రశంసా పత్రాన్ని, మెమోంటోను అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ విద్యార్థులచే పలు కార్యక్రమాలను నిర్వహించడం వల్ల జిల్లాస్థాయిలో ప్రిన్సిపాల్ రవిందర్‌కు ఈ ప్రశంసా పత్రం రావడం జరిగింది. ఈ మేరకు మెదక్ లోని జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఓ క కార్యక్రమంలో ప్రిన్సిపాలన రవిందర్‌కు ప్రశంసా పత్రం, మెమోంటో ను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈకార్యక్రమంలోజిల్లా డిఐఈఓ సత్యనారాయణ, డిఈఓ రమేశ్, జిల్లా స్విప్ నోడల్‌ఆఫిసర్ రాజిరెడ్డి, ఆర్డీఓ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ నుండి ప్రశంసా పత్రాన్ని, మెమోంటోను అందుకుంటున్న ప్రిన్సిపాల్ రవిందర్


దర్పల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌జిటియు ఉపాధ్యాయ సంఘం

## ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలి

**చిన్నశంకరంపేట, జనవరి 25, ప్రభాతవార్త:** శాంతియుతంగా విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు మౌన దీక్ష చేపడితే వారిని కించపరిచేలా మాట్లాడిన విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వెంటనే క్షమాపణ చెప్పాలని ఎస్జిటియు మండల అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధి దర్పల్లి ప్రాథమిక పాఠశాలలో బోజన విరామ సమయంలో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. జీవో 317 వలన స్థానికతను కోల్పోతున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయకుండా వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఎస్టీటీయు మండల ఉపాధ్యక్షుడు శివక్రిష్ణ, కోశాధికారి ప్రవిణ్, ఉపాధ్యాయులు రాజు, సురేష్, రవి, పద్మ,లలితలు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్**

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులకు అందరు సహకరించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పై కౌన్సిల్ సాదారణ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలో కోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టణంలోని వివిద వార్డుల్లో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలిగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంబాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృది నిధుల ద్వార చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసే విదంగా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు.పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్న తదితర ఆంశాలపై కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కౌన్సిలర్ లు అశోక్‌గౌడ్, సురేశ్, బుచ్చేష్‌యాదవ్, రాంచందర్, యాదగిరి, పంచాయతీరాజ్ ఏఈ స్వామిదాస్, విధ్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల సంరక్షణకు అధిక ప్రాధాన్యత

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** సిద్దిపేటను హరిత వనంలా మార్చడం కోసం చెట్ల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని హరిత హరం అధికారి ఐలయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు సూచనతో పట్టణంలోని పలు చోట్ల చెట్లకు కాపర్ సల్ఫేట్ క్లోర్‌పైరీఫాస్, సున్నం కలిపి పిచికారి చేయడం జరుగుతుందన్నారు. మూడు మిశ్రమాలను కలిపి చెట్టు యొక్క మొదలుకు పూయడం వలన చెదలు రాకుండా నివారించవచ్చని తెలిపారు. చెట్ల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హరిత హరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెట్లకు పిచికారి చేస్తున్న దృశ్యం


అంబాజీపేటలో ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలిస్తున్న రాజు

## నాణ్యత లోపించకుండా చూడాలి

**చిన్నశంకరంపేట, జనవరి 25, ప్రభాతవార్త:** మన ఊరు -మన బడిలో ఎంపికైన పాఠశాలలో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని, గుత్తేదారులకు భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు సూచించారు. బుధవారం మండల పరిధి అంబాజీపేట, మడూరులోని పాఠశాలలో పనులను పరిశీలించారు. అలాగే చెన్నాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.కంటి వెలుగును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాదికారి సాయి సింధు ఆయన వెంట సర్పంచులు సాయిలు, నర్సమ్మ, బాలమణి, నాయకులు,స్వామి, సత్యనారాయణ, పిఆర్ఎఈ విజయ్ తదితరులు ఉన్నారు.

## మొగి పురుగుతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చింతల జ్యోతికృష్ణ**

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**
అక్బర్‌పేటభూంపల్లి మండలపరిధిలో పోతారెడ్డిపేట గ్రామంలో వ్యవసాయ పొలాలను దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చింతల జ్యోతికృష్ణ, పిఎసిఎస్ ఛైర్మన్ శైర్ల కైలాసం, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్‌లు కలసి గ్రామంలో మొగి పురుగుతో పాడైపోయిన నారు మడులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుతడి పంటలవైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. నాటు వేసిన 15 రోజుల లోపే మొగి పురుగు తగల కుండా వ్యవసాయ విస్తరణ అధికారుల సలహ తీసుకుని గూలికలు పొలంలో చల్లుకోవాలని సూచించారు. మొగి పురుగు నివరణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి బాగులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరాజు, బండి మురళి, వ్యవసాయ విస్తరణ అధికారిని అనుష, నాయకులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**
అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన తోట్ల ఎల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించాలని గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరంపల్లి యాదవ రెడ్డి, నవీణ్, మడ్డి సత్యగౌడ్, స్వామిలకు తెలుపడంతో బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

## విద్యార్థుల ర్యాలీ

**చిన్నశంకరంపేట,జనవరి 25, ప్రభాతవార్త:** జాతీయ 13వ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకోని బుధవారం చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక బస్టాండు వద్ద మానవహారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్ గౌడ్ వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

**సెలవులు మంజూరు చేయొద్దనే**

## ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 25 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయొద్దని, చేస్తే వారు హైదరాబాద్ వచ్చి ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని పాఠశాల విద్య డైరెక్టర్ దేవసేన ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల సాధనకోసం నిరసన తెలపడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆ హక్కును ఉన్నతాధికారులు కాలరాయడం విడ్డూరంగా ఉందన్నారు. టీచర్లు ఆరోగ్య సమస్యలతోగానీ, ఇతర అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెలవులు పెడతారు తప్పా అవసరంగా ఎవరూ సెలవులు పెట్టరని అన్నారు. అందువల్ల ఇలాంటి ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనట్లయితే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మరోసారి పోరాటాని సిద్ధంగా ఉందన్నారు. అలాగే బదిలీలలో జీవో 317 బాధితులకు ఎటాంటి షరతులు లేకుండా అవకాశం కల్పించాలని, మొడల్ స్కూల్ అధ్యాపకులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, భాషా పండిట్లకు, పీఈటీలకు పోదన్నతులు కల్పించి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ముఖ్యంగా 317 జీవో బాధితులకు అండగా ఉంటున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు ధన్యవాలు తెలిపారు.

## శివ్వంపేటలో పశువుల గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరం

**మెదక్, జనవరి 25 ప్రభాతవార్త:** జిల్లా పశు సంవర్ధక శాఖ ఆదేవిధంగా జిల్లా పశు గణాభివృద్ధి ఆధ్వర్యంలో గోపాలమిత్ర సెంటర్‌లో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలు నిర్వహించడం జరిగిందని శివ్వంపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి బుధవారం మాట్లాడుతూ తెలిపారు. శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో నిర్వహించిన చికిత్స శిబిరంలో 65 గేదెలకు చూడి పరీక్షలను, 15 పశువులకు గర్భకోశ వానయధి చికిత్సలు, 25 దూడలకు నట్టల నివారణకు నట్టల మందు ఇవ్వడం జరిగింది డాక్టర్ సంధ్యారాణి తెలిపారు. వివిధ గ్రామాల్లో రైతులు తమ పశువులకు ఎటువంటి వ్యాధులు సంభవించినా పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలని, తప్పకుండా సకాలంలో వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తలారి శివులు, జిల్లా పశు గణాభివృద్ధి సూపర్‌వైజర్ సత్యనారాయణ, వీఎల్‌వో రమాదేవి, గోపాలమిత్ర గోపాల్, వోఎస్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

**నర్సాపూర్, జనవరి 25.ప్రభాతవార్త:** పట్టణంలో రోజురోజుకు ప్రభుత్వ భూములు అక్రమణకు గురవుతున్నాయని ఈమేరకు అధికారులుప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ బుదవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ఆదర్శ రైతు, మాచునూరి శ్రీశైలంయాదవ్ తో పలువురు మండల తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణ శివారులోని 531 సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని నర్సాపూర్ పట్టణానికి చెందిన ఒక నాయకుడు, భూస్వామి అక్రమంగా కబ్జా చేస్తున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. నర్సాపూర్‌లో పేరు గాంచిన భూస్వామి, నాయకుడు ఈ విదంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం విచారకరమని అన్నారుఈ మేరకు అధికారులు స్పందించి అక్రమణకు గురైనా ప్రభుత్వ భూమి వద్దకు వచ్చి పరిశీలించి కబ్జా చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ఆదర్శ రైతు, మాచునూరి శ్రీశైలంయాదవ్ తో పాటు పలువురు కోరుతున్నారు.

**ఉచిత వైద్య శిబిరం**

**చిన్నశంకరంపేట,జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారంలో లయన్స్ క్లబ్ చేగుంట ఆధ్వర్యంలో మెడిసిటి ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మణ్, పంచాయతీకార్యదర్శి అనురాధ, లయన్స్‌క్లబ్‌ప్రతినిధులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు

**వెల్దుర్తి, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం నుండి గణపతి పూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణ చేసుకోవాలన్నారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందని, కోరిన కోరికలు తీర్చేదేవుడిగా ఇక్కడా మల్లికార్జునస్వామి వెలుగొందుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం, భక్తులు అశోక్‌గౌడ్, ముక్తాబాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని రామాయంపేట డివిజన్

**ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త :**
తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్నా రామాయంపేట మండలం అభివృద్ధికి నోచుకోలేదని, ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. బుధవారం ఆయన రామాయంపేటలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంవద్ద మాట్లాడుతూ రామాయంపేట మండలం విద్యార్థులకు విద్యా కేంద్రంగా మారిందని, మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చొరవ చూపాలన్నారు. విద్యార్థులు, ప్రజలు కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. విద్యా కేంద్రంగా ఉన్న మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు సిద్దిపేట, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి లాంటి వివిధ ప్రాంతాలకు వెళ్తున్నారని ఆయన చెప్పారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలులేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రామాయంపేటను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, అందుకు స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. డివిజన్ చేయాలని పోరాటం చేస్తున్న వారికి ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించపోతే రాబోయే రోజుల్లో ధర్నాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, మండల అధ్యక్ష,కార్యదర్శులు మణికాంత్, రఘు, ఉపాధ్యక్షులు నిఖిల్, రాజు, సహాయ కార్యదర్శులు కౌశిక్, శివకుమార్, పట్టణ అధ్యక్షులు సంజీవ్, నిజాంపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జగన్

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట,జనవరి 25, ప్రభాతవార్త:**
కుటుంబ కలహాలతో ఓవ్యక్తి చెరువులోపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన టి.మాందాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం..గ్రామానికి చెందిన సత్యనారాయణ(45) మెదక్ పట్టణంలో మోటార్ వైండింగ్ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. టెక్మాల్ పట్టణానికి చెందిన మమతతో 22 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 15 సంవత్సరాల నుండి భార్య మమత కాపురానికి రాకుండా తల్లివద్దనే ఉంటుంది. కుటుంబసభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో పలు మార్లు మమతను మందలించి కాపురానికి రావాలని చెప్పినప్పటికి ఆమెలో ఎలాంటి మార్పు రాలేదు. పెళ్ళీడుకు వచ్చిన కుమార్తె,కుమారుడు కూడ తల్లి వద్దనే ఉండటంతో తీవ్ర మనస్థాపానికి గురైన సత్యనారాయణ గ్రామ శివారులోని చెరువులో పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశిలించి మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి : బిజెపి నేత అంజిరెడ్డి

**తొగుట, జనవరి 25, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గ పాలక్‌గా నియమించబడ్డ అంజిరెడ్డి బుధవారం బిజెవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు విభీషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో తొగుటలో శక్తి కేంద్రం ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గడప గడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొవడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ఎన్ చారి, చింత సంతోష్, స్వామిరెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, పరమేష్, కళ్యాణ్‌దాస్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంజనేయులు, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, రమేష్, స్వామి, శ్రీకాంత్, నర్సింహారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 'కంటివెలుగు' ఎంతో ఉపయోగకరంగా ఉంది

**సిఎంకు వివరించిన ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్**


ప్రగతిభవన్‌లో సిఎంను కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల్లో ఉన్న అంధత్వాన్ని నివారించడానికి నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ సిఎం కెసిఆర్‌కు వివరించారు. హైదారాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఉత్సహంతో ముందుకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కంటివెలుగు వరంలాంటిందని వివరించారు. దుబ్బాక మండల పరిధిలోని అకారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకున్నానని ఆయన తెలిపారు. డాక్టర్లు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించడంతో సోమవారం చేయించుకున్నానని సిఎంకు వివరించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని భవిష్యత్‌లో ఇలాగే కొనసాగించాలని సిఎంకు విన్నవించినట్లు ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తెలిపారు.

## తపాల శాఖలో వడ్డీరేట్ల పెంపు

**-కొత్త వడ్డీరేట్లతో 28న స్పెషల్ క్యాంపెన్**

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** తపాలశాఖ పలు పథకాలపై భారీగా వడ్డీరేట్లను పెంచింది. జనవరి నుండి మార్చి 31 వరకు ఈ కొత్త వడ్డీ రేట్లు వర్తించనున్నాయి. కొత్త వడ్డీరేట్లతో ఈ నెల 28న ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనుంది. బుదవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సౌత్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్(ఐపివో) ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు పథకాలు మినహా తపాలశాఖలో ఉన్న పథకాల వడ్డీరేట్లను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన వడ్డీరేట్లను మార్చి 31 వరకు విస్తరిస్తామని వివరించారు. ఈనెల 28న కరీంనగర్ సౌత్ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి, గన్నేరువరం, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాల పరిధిలోని తపాలా కార్యాలయాలలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు దగ్గరలో ఉన్న పోస్టాఫీసులలో సంప్రదించాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రాజు ఆ ప్రకటనలో కోరారు.

## విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ మహిపాల్‌రెడ్డి

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని రాజగోపాల్‌పేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పాలమాకులలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన అటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అధిక మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కెపల్లి గ్రామానికి చెందిన అర్సం రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన అదర్శ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదర్శ యూత్ ఎప్పుడు అదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పోతరాజు రమేష్, నాగరాజు, సంతోష్, గంగరాజు, సతీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

**తొగుట, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బండారుపల్లి గ్రామంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో రూ.18లక్షలతో నిర్మించి తలపెట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి సర్పంచ్ శారదరఘోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. వాటర్‌ట్యాంకు నిర్మాణంతో గ్రామంలో మంచినీటికి ఇబ్బందులు పూర్తిగా తీరుతాయన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశ్విని, అర్‌డబ్ల్యుఎస్ రోహిత్, వార్డుసభ్యులు వెంకటరెడ్డి, అరుణశ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, స్వరూప శ్రీకాంత్‌గౌడ్, కవితబిక్షపతి, మన్నెమ్మ, ఎఎంసి డైరెక్టర్ మ్యాదల కిరణ్ కుమార్‌రెడ్డి, అత్మకమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, నీల రాజయ్య, శ్రీనివాస్ గౌడ్, పర్శరాములు, నరిసింహులు, కనకరాజు, నరసింహచారి పాల్గొన్నారు.

**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

మండల పరిధిలోని పెద్దమాసన్‌పల్లికి చెందిన మెట్టు జయమ్మకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.16 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ మెట్టు వరలక్ష్మీస్వామి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరు ఓటర్‌గా పేరు నమోదు చేయించుకోవాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ నమోదు దినోత్సవం పురస్కరించుకుని 80 సంవత్సరాలు నిండిన వృద్ధులను తహశీల్దార్ ఎండి సలీం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మలు కలసి సన్మానించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటర్ గుర్తింపు కార్డులను అందించారు. ప్రతిఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం డాకయ్య, డిప్యూటి తహశీల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

**చిట్టాపూర్ గ్రామంలో ప్రతిజ్ఞ**

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, గ్రామ సర్పంచ్ పోతనక


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రాజయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడి టీచర్లు జ్యోతి, జయమ్మ, వైద్యాధికారిని తేజశ్వీని, ఎంపిడిఓ భాస్కర శర్మ, ఎపిఎం డాకయ్య, సిఏలు బాల్ లింగవ్వ, రుక్మిణిలు కలసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఎలక్షన్ ఓటు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

**మిరుదొడ్డిలో...**

**మిరుదొడ్డి, జనవరి 25, ప్రభాతవార్త :**

జాతీయ ఓటరు హక్కు దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ చేయించి సీనియర్ సిటిజనులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తహశీల్దార్ ఉదయశ్రీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ఎంతో శక్తివంతమైన ఆయుధమన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండడంతో పాటు ఓటును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, అర్ఐ వీరేశం, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నియామకపత్రాన్ని అందిస్తున్న బొమ్మల యాదగిరి

## కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెద్దాం

**డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి**

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** జిల్లాలో డీసీసీ ఎస్సీ సెల్ విభాగాన్ని పటిష్టం చేయడంతోపాటు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా చీలపూర్ గ్రామానికి చెందిన కొంకటి రాములును నియమిస్తూ బుధవారం నియామకంపత్రాన్ని జిల్లాకేంద్రంలో అందజేసి మాటాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిఅర్ఎస్, దేశంలో బిజెపి ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగాఉన్నారని తెలిపారు. ప్రజాసమస్యలపై డీసీసీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని అన్ని వర్గాలకు సమా న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన పార్టీ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ, బొమ్మల యాదగిరి, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంకాలి ప్రవీణ్, శానగొండ శరత్, అజ్జు యాదవ్, బండిపల్లి రాజు, బొనగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ప్రారంభమైన కంటి వెలుగు

**గజ్వేల్, జనవరి 25 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రాజిరెడ్డిపల్లిలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. చూపు సరిగ్గా కనిపించకపోయినా కంటి సమస్యలు ఏమైనా ఉన్నా కంటి వెలుగు శిబిరానికి వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత వారం రోజులుగా మున్సిపల్‌లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ


జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో భూమిపూజచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలకు సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని వర్గల్ జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలం గౌరారం గ్రామంలో జెడ్‌పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అదనపు తరగతి గదులు నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు రూ.79.56 లక్షలు, ఎంపిపిఎస్ పాఠశాలకు రూ.58.54 లక్షలు నిధులు మంజూరు చేయగా ఈజిఎస్ కింద జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు కిచెన్ షెడ్, టాయిలెట్స్, కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి రూ.10.80 లక్షలు, ఎంపిపిఎస్ పాఠశాలకు టాయిలెట్స్ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్, గ్రామ సర్పంచ్ వినోదనర్సింహ్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గిర్మాపూర్ సర్పంచ్ సత్తయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించేందుకే సాంస్కృతిక కార్యక్రమాలు

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త**

విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకే పాఠశాలలో సాంస్కృతిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సర్ సివి రామణ్ పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి అన్నారు. బుదవారం రోజున 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించేందుకు సాంస్కృతిక, వారసత్వ, కళాప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నట్లు సూచించారు.


సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఓటు హక్కు అనేది చాలా కీలకమని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజనీతి శా స్త్ర విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పౌరులందరికీ కుల, మత వర్గ వివక్ష చూపకుండా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేశారని తెలిపారు. ప్రతి యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం 2011 నుంచి కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ప్రసాద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భవాని, డాక్టర్ సుజాత, ఐక్యూఎసి మధుసూదన్, డాక్టర్ శ్రీనివాస్, గోపాలసుదర్శన్, డాక్టర్ అయోధ్యరడ్డి, ఎస్.మహేందర్, పల్లవి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ హరిబాబు, గురుమూర్తి, ఎస్.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం

**-గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, జనవరి 25 (ప్రభాతవార్త):** అన్ని వర్గాల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన మామిడి సాయికుమార్‌కు రూ.30వేలు, సుజాతకు రూ.30వేలు, బెస్త రమేష్‌కు రూ.9వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వంగా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు సిద్దోళ్ళ బాలయ్య, చాకలి శ్రీనివాస్, కొత్తపల్లి రామాగౌడ్, సిలివేరి నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రమాద వశాత్తు మృతి చెందిన 108 అంబులెన్స్ పైలెట్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు ఈఎంఅర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం, జిల్లా కో-అర్డినేటర్ కుమారస్వామిలు అందజేశారు. ఈ మేరకు రెండో విడతగా రూ.5 లక్షల చెక్కును సంస్థ ప్రతినిథులు లింగాల శ్రీనివాస్ భార్య లింగాల శ్యామలకు అందజేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల శ్రీ మహాలింగాశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన అలుమల్ల అరుణ నారాయణరెడ్డిల కుమారుడు అలుమల్ల సబిత కిషన్‌రెడ్డి (ఎన్ఆర్ఐ)లు బుదవారం రోజున ఒక లక్ష నూట 16 రూపాయల భూరీ విరాళ చెక్కును గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన విరాళంతో దేవాలయ నిర్మాణాన్ని సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడికొండ గురువారెడ్డి, అలుమల్ల రాంరెడ్డి, రవిందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వసంత పంచమి మహోత్సవానికి ముస్తాబైన శ్రీ విద్యాసరస్వతీ క్షేత్రం

**-ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాసరస్వతీ శనైశ్చరాలయం వసంత పంచమి (శ్రీపంచమి) మహోత్సవానికి ముస్తాబైంది. విద్యుత్ దీపాలు, స్వాగత తోరణాలతో విద్యాసరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలను సైతం అందంగా అలంకరించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు రానుండగా వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. చదువుల తల్లి సన్నిధిలో చిన్నారులకు పెద్దసంఖ్యలో అక్షరాభ్యాసాలు సైతం జరుగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు...**

వసంత పంచమి(శ్రీపంచమి) సందర్భంగా గురువారం ఉదయం 4 గంటలకు విశేష పంచామృత అభిషేకములు, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు చిన్నారులకు అక్షరాభ్యాసములు, ఉదయం 7 గంటలకు శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారి పల్లకిసేవ, ఉదయం 9 గంటలకు భక్తులచే లక్ష పుష్పార్చన, 11 గంటలకు 56 రకాల మధుర పదార్థములతో చెప్పన్‌భోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దర్శనము, రాత్రి 7 గంటలకు ప్రదోషకాల శ్రీ చక్ర పూజ నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.


ముస్తాబుచేసిన విద్యాధరి క్షేత్రం(ఇన్‌సెట్‌లో విద్యాసరస్వతీ అమ్మవారు)


కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సెన్

## ఆరోగ్య తెలంగాణే సిఎం కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్సీ

**దుబ్బాక, జనవరి 25, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సెన్ అన్నారు. బుధవారం కంటి వెలుగు ప్రారంభోత్సవంలో దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఆయన కంటి పరీక్షలు చేయించుకోగా కంటిలో కాటరాక్ట్ ఉందని వైద్యులు గుర్తించి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటివెలుగు పేదలకు చాలా మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు కంటి చూపు అందిస్తున్న సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి : ఎంపిపి

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**

కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసంతో కలసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10 రోజుల పాటు కంటివెలుగు శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కాగా గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పి సిఈఓ రమేష్, అంగన్‌వాడీ సిడిపిఓ చంద్రకళ పరిశీలించారు. =కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కరశర్మ, వైద్యాధికారులు డాక్టర్ తేజశ్వీని, సయ్యద్ ముదస్సిర్, డిఈఓ శ్రవంతి, ఎఎన్ఎంలు ప్రమీల, సునిత, బుజ్జమ్మ, సరూప, నికిత, రమేష్, కిరణ్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాజేశ్వరి, టీచర్లు జయమ్మ, జ్యోతి, ఆశా వర్కర్లు ర్యాకం లావణ్య, పుష్ప, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

**'కంటి వెలుగు'ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్**

దుబ్బాక పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ ఎంగారి స్వప్నరాజిరెడ్డి ఆధ్వర్యంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని వార్డులోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం 10 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**


కంటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ బోజు రమాదేవిరవీందర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిపరీక్షలు చేయించుకుని సమస్యలు ఉన్నవారు ఉచితంగా మందులు, అద్దాలతో పాటు ఆపరేషన్లు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, బొల్లి శ్రీనివాస్, బోజు రవీందర్, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, అధికారులు నాగరాజు, జాలిగం శంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**కంటి వెలుగుపై కౌన్సిలర్ ఇంటింటి ప్రచారం...**

కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ అన్నారు. బుధవారం రెండవ వార్డులో కంటివెలుగు గురించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత, టీచర్ జాల సరిత, రాజేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి


కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, సర్పంచ్ పాకాల కల్పనలు పాల్గొని మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉంటే వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లవ్వ సాయిలు, ఎల్లం శ్రీలత, శాంతబాలవ రేణుక, డాక్టర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్టులు, ఐడి కార్డుల అందజేత

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జక్కిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు బెల్టులు, ఐడి కార్డులు బుధవారం సర్పంచ్ వెంకటేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కనకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**బెజ్జంకి, జనవరి 25, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టం అని చదవకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరుతోపాటు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం ఎల్లంపల్లి గ్రామంలో గల అదర్శ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్‌కు పదో తరగతి పునాది వంటిదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎఎంసి చైర్మన్ రాజయ్య, ఎంపిటిసి గుభిరే శారద, మండల బిఅర్ఎస్ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ దమ్మని రాము, ఎంఈఓ పావని, ప్రధానోపాధ్యాయులు హార్జీత్ కౌర్, నాయకులు శేఖర్‌బాబు, శ్రీనివాస్, దీటి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందచేస్తున్న ఎమ్మెల్యే రసమయి



నూతన సంవత్సరం గౌడ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సిర్గాపూర్, జనవరి 25 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఎస్.ఐ. నారాయణ ఆధ్వర్యంలో గౌడ సంఘం క్యాలెండర్‌ను మండలతెరాస పార్టీ అధ్యక్షులు సంజీవరావులు ఆవిష్కరించారు. బుధవారం గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులకు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మాగౌడ్, సిర్గాపూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు రాజాగౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, అనిల్‌గౌడ్, నర్సింలుగౌడ్, బాలాగౌడ్,నర్సింలుగౌడ్, కిష్టాగౌడ్, లోంక తండా ఉపసర్పంచ్ రాజు, మండల కోశాధికారి అంబేద్కర్,గౌడ సంఘం నాయకులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో..



కెవిపిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ లక్ష్మణ్

**సంగారెడ్డి, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని పోలీసు ఠాణా ఆవరణలో బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నూతన ఆంగ్ల సంవత్సర-2023 క్యాలెండర్‌ను ఎస్ఐ లక్ష్మన్ ఆవిష్కరించారు. మహనీయులు ఆంబేద్కర్, పూలేల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కెవిపిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివాజీ రావు, సిఐటియు జిల్లా నాయకులు చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు పొట్టి ప్రవీణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు సంయ్‌రామ్, దవ్వూర్ నాయకులు ఉమాకాంత్, రాహుల్, రమేశ్, శ్రీను, నవీన్,ర చిరంజీవి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు అంజాగౌడ్, నర్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరు మండల కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం

**-మండల అధ్యక్షులుగా నత్తి దశరథ్**



చౌటకూరు మండల కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం

**చౌటకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** చౌటకూరు మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, అనుబంధ కమిటీలను బుధవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నత్తి దశరథ్, ఉపాధ్యక్షులుగా కలాలి రామాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ రామచంద్రారెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి, ఆర్గనైజింగ్‌కార్యదర్శిగా సాయిలు, కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, సలహాదారులుగా పల్లె దుర్గయ్య, శివకుమార్, రత్నయ్య, మల్లేశం, నత్తిరెడ్డి, జైపాల్‌రెడ్డి, గోపాల, జైరాంరెడ్డి, మక్సూద్ అలీ, బిసి సెల్ అధ్యక్షులుగా గణేశ్, ఉపాధ్యక్షులుగా మంగలి రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా యండి మౌలానా, ఉపాధ్యక్షుఉలుగా యండి ఖైసర్, ప్రధాన కార్యదర్శిగా యండి జావిద్, ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా కోడూరి రామస్వామి, ఉపాధ్యక్షులుగా బాల్‌రాజ, ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా గణపతి నాయుడులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు సుభాష్‌రుఎడ్డి, నాయకులు, సర్పంచులు మల్లారెడ్డి, రాజురెడ్డి, వెంకట్, శ్రీనివాస్ స్వరూప, పల్లవి జయరాంరెడ్డి, వీరమణి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### గుంజోటి బిఎస్‌పి గ్రామ కమిటీ ఎన్నిక



గుంజోటి గ్రామ బిఎస్‌పి నూతన కమిటి దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని గుంజోటి గ్రామంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిఎస్‌పి రాష్ట్ర కమిటి సభ్యులు సిద్దూ రావణ్ సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఎండి ఇంతియాజ్, ప్రధాన కార్యదర్శిగా డి శ్రీనివాస్, కార్యదర్శిగా ఎండి ఫయాజ్, కోశాధికారిగా శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా బాల్‌రాజ్, సీమోన్‌లను ఎన్నుకున్నారు. బిఎస్‌పి జిల్లా ఇంచార్జి బాబురావు, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు సంగ్రామ్, ఉపాధ్యక్షులు రాహుల్, యదగిరి లక్ష్మి, అక్కమ్మ, దుర్గపతి, అశోక్ పాల్గొన్నారు.

## పేదింటి వివాహాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం

**గుమ్మడిదల,ం జనవరి 25, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలోని మున్నూరి సత్యనారాయణ, సంతోష కూతురి వివాహానికి తనవంతు సహాయంగా 10 వేల రూపాయలు అందజేసి, అదే గ్రామానికి చెందిన మైనార్టీ షేక్ ముర్షిద్ కూతురి వివాహానికి 10 వేల రూపాయలను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం నాడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తృణధాన్యాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోండి

**ఉపకులపతి డాక్టర్ నీరజ సూచన**

**పటాన్‌చెరు, జనవరి 25, ప్రభాతవార్త:** మన దైనందిన జీవితంలో తృణధాన్యాలను భాగం చేసుకోవాలని, ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా వాటిని భుజించడం అలవర్చుకోవాలని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి నీరజాప్రభాకర్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని ఫుడ్ సెన్స్‌లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "అంతర్జాతీయ చిరుధాన్యల ఏడాది-2023" ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన పూర్వీకులు అన్ని రకాల తృణధాన్యాలు తిని, వాటిలో మంచి పోషకాలు లభించడం వల్ల చాలా ఆరోగ్యంగా ఉండేవారని, కానీ ప్రస్తుతం యువత పిజ్జా, బర్గర్స్ వంటి ఫాస్ట్‌ఫుడ్‌తో పాటు బాగా పాలిష్ చేసిన వరి అన్నాన్ని తినడానికి అలవాటుపడి ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారని ఆమె విచారం వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరు తృణధాన్యాలతో తయారు చేసిన వంటకాలను, అంటే రాగి, ఇడ్లీ, రాగి దోస, కిచిడీ వంటి వాటిని కనీసం ఒక పూట అయినా తినేలా అలవాటు చేసుకోవాలని సూచించారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు తదితరులు



ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం



ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్న రెవిన్యూ అధికారుల దృశ్యం



కరస్‌గుత్తిలో ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** ఓటు ఆయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పిలుపు నిచ్చారు. 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిర్భయంగా ఓటువేసి హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఓటు హక్కు ఓటు వినియోగంపై ప్రతి ఒక్కరూ పునరుత్తేజితులు, చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాస్వా బలోపేతానికి ఎన్నో సంస్కరణలు వచ్చాయని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాంటే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి, ఓటు వేయాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని విధిగా ఓటు వేయాలని చెప్పారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఓటుతేనే భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** 18 సంవతరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటరు దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి న డిగ్రీ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఓటరు కార్డులు అందజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషిద్దాం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా స్వామ్యదేశమైన మన దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారతదేశంలో జనవరి 25వ తేదిన ఒక ప్రత్యేకత ఉంది. ఈ రోజు దేశ వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. భారత ఎన్నికల సంఘం 1950లోనే ఏర్పాడింది కాని 2011 నుంచి ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఈసంవత్సరం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అధికారులు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆర్డీఓ రమేష్‌బాబు, డీఎస్పీ వి.రఘు, తహశీల్దార్ జే.స్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆ స్లాంపారుక్, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, పురుషోత్తం రెడ్డి, ఇజ్రాయిల్‌బాబీ, సత్యం ముదిరాజ్, ఉపేందర్, బండి మోహన్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### ఝరాసంగంలో ..

**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో రెవెన్యూ కార్యాలయ ఆవరణ లో బుధవారం ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓట్టు ఉన్న ప్రతి వ్యక్తి ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రాజురెడ్డి, కార్యాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

### చౌటకూరులో..

**చౌటకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయ ఆవరణలో బుధవారం ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సందీప్‌గౌడ్, ఆర్ఐ నాగరాజు, యాదగిరి, విఆర్ఏలు పాండు, పెంటయ్య, సంగీత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కరస్‌గుత్తిలో...

**సంగారెడ్డి, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి అధ్యక్షులు మోతీబాయి రాథోడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి, జనవరి25 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాని ఆయా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు గ్రామసభలు నిర్వహించి యువకులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును మార్చే సత్తా యువ ఓటర్లకు ఉందని, తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. అదే విధంగా గ్రామాల్లో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. కంగ్టిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జుబేర్ అహ్మద్, డీఎ ల్డీవో సంజీవ్‌రావు, సీనియర్ అసిస్టెంట్ జాఫర్, కళాశాల అధ్యాపకులు చారి, పంచాయితీ కార్యదర్శి సుభాష్ పాల్గొన్నారు.

### జోగిపేటలో..

**జోగిపేట, జనవరి 25, ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు జోగిపేటలో ర్యాలీ నిర్వహించారు. అందోలు తహశీల్దారు కార్యాలయం నుంచి అధికారులు, విద్యార్థులు ర్యాలీ ప్రారంభించి వ్యవసాయ మార్కెట్ నుంచి తిరిగి జోగినాథ్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని తహశీల్దారు వెంకటేశం సూచించారు. ఈ ర్యాలీలో ఎంపిడివో సత్యనారాయణ, డిప్యూటి తహశీల్దారు మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### సదాశివపేటలో..

**సదాశివపేట, జనవరి 25, ప్రభాతవార్త:** 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సదాశివపేట మండల రెవెన్యూ కార్యాలయం నుండి రవీంద్ర మోడల్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటర్లందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. దేశం పాటను ఉద్దేశించి పాటను ఓటర్ల వినిపించారు. కొత్త ఓటర్ల నమోదును చైతన్య పరుస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని సదాశివపేట మండలంలోని అన్ని గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో, బూత్ లేవల్ అధికారులు విజయవంతంగా నిర్వహించారు.ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిర్లు, తహసీల్దార్, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం



జోగిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఓటర్లతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, పక్కన జెసీలు, తదితరులు



మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్‌ను సన్మానిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసిలు

## దాతల సహకారంతో ప్రభుత్వ బడులు మరింత అభివృద్ధి

**-ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం**

**మర్కుక్, జనవరి 25 (ప్రభాతవార్త):**

దాతల సహకారంతో ప్రభుత్వ బడులు మరింత అభివృద్ధి చెందుతున్నాయని, మెరుగైన విద్యతో పాటు పేద విద్యార్థులు చదువు కోసం దాతలు ముందుకు వచ్చి వేలు ఖర్చు చేయడం అభినందనీయమని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు అన్నారు. బుధవారం మండల వర్ధరాజ్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల కో-ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెరనరేష్ ఫ్యామిలీ ఫౌండేషన్ సౌజన్యంతో మాజీ సర్పంచ్ నరేష్ తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు సుమారు రూ.50వేల వ్యయంతో స్పోర్ట్స్ యూనిఫాం అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు మంచి వసతులు కల్పిస్తున్నారని, దీనికి తోడు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అప్పాల ప్రవీణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఎస్ఎంసి చైర్మన్ అంతని చంద్రయ్య, ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు ఇబ్రహీం, వెంకటేష్, కనకారావు, కవిత, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ట్రైలరింగ్ శిక్షణ

**సదాశివపేట, జనవరి 25, ప్రభాతవార్త:**

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో రీడ్ సంస్థ అధ్వర్యంలో గ్రామంలో యస్‌జిహెచ్ మహిళలకు ఉచిత ట్రైలరింగ్ శిక్షణను నాబార్డ్ సంగారెడ్డి డిడియం ప్రారంభించారు. రీడ్ సీఈఓ నవీన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్‌కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బిజెపి ఓబిసి నాయకులు, సంగమేశ్వర్‌యాదవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

**పార్కర్ ప్రతినిధి కృపాకరన్**

**పటాన్‌చెరు, జనవరి 25, ప్రభాతవార్త:** మెడ్వాన్ ఎన్జీవో సంస్థ సంగారెడ్డి వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ స్కూల్ ప్రాజెక్టులో భాగంగా పార్కర్ కంపెనీ సహకారంతో రామేశ్వర బండ వీకర్ సెక్షన్ కాలనీ పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాలకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బుధవారం నాడు కౌంపౌండ్ వాల్ నిర్మాణం కొరకై భూమిపూజ చేయడం, తరగతి గదులకు ఐరన్ గ్రీల్స్ ఫిట్ చేయడం, ఆట వస్తువలను అందజేయడం, కంప్యూటర్, ప్రింటర్ను ఇవ్వడం మొదలైనటువంటి వసతులను కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, ఉప సర్పంచ్ నగేష్, మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పార్కర్ ప్రతినిధి కృపాకరన్, లక్ష్మి, బాలాజీ, అనూరుప్, స్వాతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాలొన్నారు.

## డాక్టరేట్ పొందిన మండల విద్యాధికారికి సన్మానం

**మునిపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:** మునిపల్లిలో పనిచేస్తున్న ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు గల్లా సంతోషమ్మ, ఉపాధ్యాయులు కలిసి మండల విద్యాధికారి సి దశరథ్‌కు ఇటీవల డాక్టరేట్ పురస్కారం వచ్చిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథం పాటిల్ మాట్లాడుతూ మండల విద్యాధికారిని ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంకోల్ ప్రధానోపాధ్యాయురాలు జి జయసుధ మాట్లాడుతూ మండల విద్యాధికారి లాగా ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు ఈ విధంగా ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అదించడం, సమాజంలో ఉన్నతస్థాయికి ఎదగాలనే పట్టుదలతో కృషి చేస్తే బాగుటుందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు సంతోషమ్మ విద్యార్థుల ప్రగతి, అభివృద్ధి కొరకు కృషిచేసే ప్రతి ఒక్కరినీ మనం ఆదర్శంగా తీసుకుని పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మణ్ శ్రీ తుల్జారామ్, పంచాయతీ సెక్రెటరీ సంతోష, అగ్రికల్చర్ ఆఫీసర్ లావణ్య, సంగమని, వనిత, వివేకానంద, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వాసవి కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

## తెలంగాణ ప్రభుత్వంలోనే వైశ్యులకు సముచిత గౌరవం : ఎమ్మెల్యే

**- రూ.20లక్షలతో నిర్మించిన షెడ్డు ప్రారంభం**

**జోగిపేట, జనవరి 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ వైశ్యులకు సముచిత గౌరవం కల్పిస్తుండటంతోపాటు వారికి కావాల్సిన అవసరాలుకూడా సమకూరుస్తున్నారని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. బుధవారంనాడు జోగిపేటలోని వాసవి కళ్యాణమండపంలో రూ.20లక్షలతో అదనంగా నిర్మాణం చేసిన షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ వైశ్యులకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి కేసిఆర్ వల్లనే జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజల అవసరాలను గుర్తెరిగి ముఖ్యమంత్రి అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, అందుకే తమ ప్రభుత్వంపై ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. ఇకపోతే వైశ్యులకు ఇకముందు తన నుంచి ఏలాంటి సహాకారం కావాలన్నా అందచేస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కూడా ఈ మండపం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలని, మండపం అభివృద్ధికి పది లక్షలు మంజూరు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అందోలు ఎంపిపి బాలయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్లు మన్‌సాన్‌పల్లి మల్లిఖార్జున్‌గుప్త, నారాయణ, పట్టణ వర్తక,వైశ్యసంఘం అధ్యక్షులు రంగ సురేష్, రఘునాథ్, వైశ్య సంఘం నాయకులు జూకంటి లక్ష్మన్, రాములు, సత్యప్రకాశ్, ఆంజనేయులు, శంకర్, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో శతజయంతి ఉత్సవాలు



దత్తగిరి ఆశ్రమంలో శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రాజశ్యామలాదేవి నవరాత్రుల ఉత్సవంలో అన్నపూర్ణ దేవిగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శతజయంతి ఉత్సవాలు ప్రారంభమై 55 రోజులు గడిచిన సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ భావి పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వర మహారాజ్, సాయిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## యాసంగి పంటలను పరిశీలించిన అధికారి

**మెదక్, జనవరి 25, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా రేగోడ్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో యాసంగిలో వేసినటువంటి పంటలను మండల వ్యవసాయ అధికారి జావీద్ పరిశీలించారు. ఇందులో భాగంగా వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్న పంటలో ఎక్కవగా ఈ సమయంలో మొవ్వ పురుగును గమనించడం జరిగింది. వీటి నివారణకు క్లోరంత్రానిలిప్రోల్ మందును ఎకరాకు 80 ఎంఎల్/200 లీటర్స్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. ఎఈఓ వినిత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్

## గుంజోటిలో బస్తీబాట కార్యక్రమం

**న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని గుంజోటి గ్రామాన్ని బుధవారం బహుజన సమాజ్ పార్టీ కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్ సందర్శించారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బిఎస్‌పి నాయకులు గ్రామంలోని ఆయా కాలనీలను కలియ తిరుగుతూ నెలకొన్న సమస్యలను పరిశీలిస్తూ కాలనీ వాసులను సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామంలో ప్రవహిస్తున్న మురుగుకాల్వల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే పంచాయితీ కార్యదర్శికి ఫోన్ చేసి సమస్యలను వివరించారు. గ్రామంలోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనివ, లేకుంటే బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఇంచార్జి బాబురావు, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు సంగ్రామ్, ఉపాధ్యక్షులు రాహుల్, యదగిరి లక్ష్మి, అక్కమ్మ, దుర్గపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### కేవిపిఎస్ క్యాలెండ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జోగిపేట, జనవరి 25, ప్రభాతవార్త:** కేవిపిఎస్ 2023 క్యాలెండర్‌ను అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ బుధవారంనాడు ఆవిష్కరంచారు. అరోలులోని క్యాంపు కార్యాలయంలో ఈ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, పూలే లాంటి మహనీయుల ఆశయాలు ప్రతిబింబించేలా కేవిపిఎస్ క్యాలెండర్ రూపొందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, బిఆర్ఎస్ యువత అధ్యక్షులు ఆనందం, దళిత నాయకులు భానుతేజ, దుర్గయ్య, అనిల్‌బుద్ధ, దుర్గేష్, హరికిషన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ డీలర్స్‌కు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ

**జోగిపేట, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగుపేటలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారంనాడు ఫర్టిలైజర్ డీలర్స్‌కు ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టంపైన శిక్షణ ఇచ్చారు. ఆన్లైన్‌లో ఎలా దరఖాస్తు చేయాలి, వెబ్‌సైట్‌లో మార్పుల గురించి శిక్షణ ఇచ్చారు. డివిజన్ లెవల్‌లో అందోలు, పుల్కల్, హత్నూర మండలాలకు చెందిన ఎరువుల డీలర్లు ఈ శిక్షణకు హాజరయ్యారు. అందోలు వ్యవసాయశాఖ ఏడిఏ అరుణ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో ఏవో విజ యరత్న, ఏఇఓలు శ్రీనివాస్, చైతన్యలు పాల్గొన్నారు.

## ఏడాకులపల్లిలో ఆకట్టుకున్న కళాప్రదర్శన

**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఏడాకులపల్లిలో బుధవారం జిల్లా సహకార బ్యాంకన ఝరాసంగం ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యతపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఆర్థిక సంఘటనపై గ్రామస్థులకు ప్రదర్శన ద్వార అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ప్రభు పాటిల్, సొసైటీ వైసన చైర్మన్ కాంతమ్మ జగన్నాథ్‌పాటిల్, సంగారెడ్డి, నర్సింలు, డిసిసి బ్యాంక్ మేనేజర్ వెంకటేశం, సొసైటీ డైరెక్టర్‌లు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### భారతదేశంలోని మార్కెట్‌లో 30శాతం ఉత్పాదనలు నకిలీ

ఫార్మాస్యూటికల్స్ ఎఫ్ఎంసీజీ ఆటో మోటివ్స్ అపెరల్ కన్జూమర్ డ్యూరబుల్స్ ఎలక్ట్రానిక్స్ అగ్రి ప్రోడక్ట్స్‌తో సహా భారతదేశంలోని ప్రధాన పరిశ్ర మల సుస్థిర దాయక వృద్ధిని నకిలీ ఉత్పాదన కార్యకలాపాలు ప్రభావితం చేస్తున్నాయని ఏఎస్‌పీఏ క్రిసిల్ విడుదల చేసిన నూతన నివేదిక ఈ అం శాలను వెల్లడించింది. పన్నెండు భారతీయ నగరాల్లో వివిధ కీలక రంగాల్లో నకిలీ ఉత్పాదన పట్ల వినియోగదారులు రిటైలర్ల దృక్పథాలు ఎలా ఉన్నా యో తెలుసుకునేందుకు నిర్వహించిన స్వతంత్ర సర్వే ఆధారంగా ఈ నివే దిక రూపొందించబడింది.